



బంట్వారం రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

రోడ్లను బాగు చేసుకుందాం

» స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): జిల్లాకు అధిక నిధులు మంజూరు చేయించి రోడ్లను బాగు చేసుకుందామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం మదన్‌పల్లి దగ్గర రూ.4.45 కోట్లతో కొత్తగడి నుంచి బంట్వారం వరకు చేపట్టే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.1.81 కోట్లతో అనంతగిరి నంది విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో రూ.3 కోట్లతో కొనసాగుతున్న నాలుగు కాటేజీల నిర్మాణాలను పరిశీలించారు. అనంతగిరి గుట్ట రహదారిలో స్పీకర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్‌కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులున్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అందాల పోటీలు నిర్వహించొద్దు

» అదనపు కలెక్టర్‌కు నాయకుల వినతి

వికారాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించవద్దని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం 72వ ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. మహిళా సంఘాల నేతలు వై.గీత, సీఐటీయూ నాయకులు మహిపాల్, చైతన్య మహిళా సంఘం అలివేలు, ధర్మసమాజ్ పార్టీ రవీందర్ మాట్లాడుతూ.. ఈ పోటీలు మహిళా సాధికారతకు హానికరమని, అవి మహిళల శరీరాన్ని వస్తువుగా మార్చే ప్రయత్నమని విమర్శించారు. దేశంలో మహిళలు, రైతులు, విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా, కోట్లాది రూపాయల ఖర్చుతో ఈ పోటీలు నిర్వహించడం సరైంది కాదన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ (పూర్వ ప్రాథమిక) తరగతులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతకాలం ప్రైవేటుకే పరిమితమైన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రభుత్వ పాఠశాలల్లోనూ నిర్వహించనున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొంతవరకు కొనసాగుతున్నా.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. సర్కారు బడుల్లోనే ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



ప్రాథమిక పాఠశాలల్లో
ప్రీ ప్రైమరీ

కొత్తగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు
వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ చర్యలు

తొలి విడతలో 30 పాఠశాలల్లో ప్రారంభం

వికారాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): చిన్నారులకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు నర్సరీలో చేర్పడానికి ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ప్రీప్రైమరీ కోసం ప్రత్యేకంగా స్కూళ్లు సైతం వెలిశాయి. ఇందులో చేరిన పిల్లలు ఆ తర్వాత కూడా అక్కడే చదువులను కొనసాగిస్తున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాలు ఆశాజనకంగా లేవు. విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గుతున్నది. దీన్ని గుర్తించిన ప్రభుత్వం... వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలనే నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడమే కాకుండా పిల్లలకు ఉచిత రవాణా సదుపాయం కల్పించాలని భావిస్తోంది. అయితే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో మూడేళ్ల లోపు పిల్లలను ప్రీప్రైమరీలో చేర్చుకునేందుకు నిబంధనలు సవరించాల్సి ఉంది.



ఎంపిక చేసిన పాఠశాలల్లోనే...

వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు సమాచారం. జిల్లాలో 776 ప్రాథమిక, 116 ప్రాథమికోన్నత, 176 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 86 వేల మంది

మిగతా 8వ పేజీలో...

పిల్లలకు బోధించేదెవరు?

నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తే ఎవరు బోధించాలనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రీ ప్రైమరీ తరగతులకు ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధ్యాయులతోనే బోధిస్తారా? లేక శిక్షణ ఇచ్చి బోధించే బాధ్యత అప్పగిస్తారా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ప్రీ ప్రైమరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి ముగిసే వరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేలా పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.



బిల్కల్‌లో విరిగి పడిన చెట్లు

భారీ వర్షం.. అతలాకుతలం

మర్పల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మర్పల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. మండలంలోని బిల్కల్ గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న చెట్లు విరిగి రోడ్డుపై పడింది. దీంతో పట్లూర్, బిల్కల్ గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. పలు చోట్ల చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షంతో పొలాల్లో నిల్వ ఉంచిన ఉల్లి, జొన్న పంటలు, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



ఘనంగా లక్ష్మీనరసింహుడి ఊరేగింపు

కీసర, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): చీర్యాల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఆలయ 17 వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు గురువారం అలంకార ప్రియుడైన స్వామివారి ఉత్సవ మూర్తిని వివిధ రకాల పూలతో అలంకరించిన రథంలో చీర్యాల్ గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగించారు. గ్రామస్తులు స్వామివారికి మంగళహారతులు పడుతూ, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపులో మహిళల కోలాటాలు, కళాకారుల నృత్యాలు అలరించాయి.

రైతులకు చుట్టంలా భూ భారతి

» జిల్లాలో 10వేల పెండింగ్ సమస్యలను పరిష్కరించాం
» తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

తాండూరురూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంలా మారుతున్నదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంతారం గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరణిని బంగాళఖాతంలో కలిపి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం రైతుల పేర్లు సవరించాల్సి వస్తే తహసీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్‌ను సంప్రదించి పరిష్కరించుకునే అవకాశం లభించిందన్నారు. మే 1 నుంచి ప్రతి గ్రామంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ధరణి చట్టంలో వికారాబాద్ జిల్లాలో 15వేల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగా భూభారతితో ఇప్పటివరకు 10వేల దరఖాస్తులను పరిష్కరించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఎస్.రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్‌రెడ్డి, జర్నప్ప, హజ్మత్ అలీ, కరీం, తహసీల్దార్ తారాసింగ్, వ్యవసాయాధికారి కొమురయ్య,

మిగతా 8వ పేజీలో...



అంతారంలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

ప్రతి రైతుకూ అప్పీల్ చేసే హక్కు..

» మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

కీసర, ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంతో భూ సమస్యలపై అప్పీల్ చేసుకునే హక్కు రైతులకు ఉందని మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ అన్నారు. భూభారతి చట్టంపై గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల్ జయమోహన్ గార్డెన్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. మే, జూన్ నెలల్లో భూ భారతి చట్టంపై ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. నూతన పాసు పుస్తకాల జారీ, పాసు పుస్తకాల్లో దొర్లిన తప్పులను సవరించుకునే అవకాశం భూ భారతితో వచ్చిందన్నారు. రైతులు కోరుకుంటే సర్వేయర్లు హద్దులు గుర్తిస్తారన్నారు. ధరణి పోర్టల్‌లో పీఓటీ సమస్యలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో ప్రతి సంవత్సరం చివరన ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను గ్రామ పంచాయతీలో నోటీస్ ద్వారా తెలియజేస్తారన్నారు. దీంతో భూ రికార్డుల వివరాలు అందరికీ తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ, సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న హైడ్రా అధికారులు

నర్సరీపై హైడ్రా ఆరా

» వివరాలు తెలుసుకున్న అధికారులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ రోడ్డులోని ప్రైమ్‌ల్యాండ్ వెంచర్‌లోని నర్సరీని గురువారం హైడ్రా అధికారులు పరిశీలించారు. ఘట్‌కేసర్ రెవెన్యూలోని సర్వే నంబర్ 127లోని ప్రైమ్‌ల్యాండ్ వెంచర్‌లో 9,560 చదరపు గజాల పార్కు స్థలంలో ఐదేళ్ల క్రితం మున్సిపల్ అధికారులు నర్సరీని ఏర్పాటు చేశారు. కొంత కాలానికి ఓ వ్యక్తి ఆ స్థలం తనదని గతేడాది మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన కమాన్‌ను తొలగించాడు. ఆ గేట్‌పై తనపేరు, ఫోన్‌నంబర్‌ను రాసుకున్నాడు. అప్పట్లో రంగంలోకి దిగిన అధికారులు తొలగించిన బోర్డును తిరిగి నాటడంతోపాటు ఆ వ్యక్తి పేరును తొలగించారు. వారం క్రితం తిరిగి ఆదే వ్యక్తి మున్సిపాలిటీ నర్సరీ బోర్డుకు నల్లరంగు పూసి తనపేరు, ఫోన్ నంబర్ రాసుకున్నాడు. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురావడంతో మున్సిపల్ కమిషనర్ స్పందించి నర్సరీ గేట్‌పై రాసిన వ్యక్తి పేరును ఫోన్‌నంబర్‌ను తొలగించిన విషయం తెలిసిందే. నర్సరీ స్థలం ఆక్రమణకు గురవుతున్నదని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, మామిండ్ల ముత్యాలు యాదవ్, మాజీ పంచాయతీ సభ్యుడు బర్ల దేవేందర్ గత మూడు రోజుల క్రితం హైడ్రా కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం హైడ్రా అధికారులు, తహసీల్దార్ హేమమాలిని, ఇన్‌స్పెక్టర్ సైదులు, నర్సరీని పరిశీలించి ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులను, మున్సిపల్ అధికారులను పిలిచి వివరాలు తెలుసుకున్నారు. ఈ స్థలం తనదంటున్న మాధవరెడ్డి అక్కడికి చేరుకొని అధికారులకు తన వద్దఉన్న పత్రాలను చూపించాడు. తాము పిలిచినప్పుడు రావాలని హైడ్రా అధికారులు అతడికి సూచించారు.

కలగానే ఇంటిగ్రేటెడ్

నిధుల లేమితో నిలిచిన మార్కెట్ భవన నిర్మాణం

కొరవడిన అధికారుల మధ్య సమన్వయం.. ఇబ్బందుల్లో రైతులు, ప్రజలు



నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం

పరిగి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సమయానికి నిధులు విడుదల కాకపోవడంతో పరిగి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కలగానే మిగిలిపోయింది. ఫలితంగా పట్టణ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ల నిర్మాణంలో భాగంగా పరిగిలో కూడా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించేందుకు రూ.3 కోట్లు మంజూరు చేశారు. అందులో కోటి ఖర్చు చేసి పిల్లర్లు నిర్మించి వదిలేశారు. ఈ నిర్మాణాలు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుండగా మార్కెట్ శాఖకు అప్పగించాలని ఇటీవల అధికారులు కలెక్టర్‌కు లేఖ కూడా రాశారు. రెండు శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఏళ్లుగా పెండింగ్‌లోనే..



పరిగిలో రైతు బజారు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. కూరగాయలు అమ్ముకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పనులు నిలిచిపోవడంతో స్థలం సరిపోవడం లేదు. అధికారులు గుర్తించి త్వరగా పనులను పూర్తి చేయాలి.

- నాగేశ్వర్, జేఏసీ కన్వీనర్, పరిగి

సంతతో చింత

పరిగి పట్టణంలో జరిగే సంతకు ప్రత్యేక స్థలం లేక వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి శుక్ర, శనివారాల్లో జరిగే మార్కెట్‌ను పట్టణంలోని నడిబొడ్డున

మిగతా 8వ పేజీలో...

ఆన్‌లైన్ ఆటలొద్దు!

వీడియో గేమ్స్, మొబైల్ చాటింగ్‌లతో తీవ్ర నష్టాలు
సెలవులను సద్వినియోగం చేసుకోవాలి



7

అధికార పార్టీలో ఆధిపత్య పోరు!

విభేదాలు, బెదిరింపులతో నాయకుడి ఆత్మహత్యాయత్నం

7

వికారాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఎర్రవల్లిలో నాగుల ఎల్లమ్మ జాతర గురువారం రెండోరోజూ ఘనంగా నిర్వహించారు. యంత్ర ప్ర తిష్ఠ, ధాతు సంస్కారం, బలి ప్రదానం, మంగళహారతి తదితర పూజ లు నిర్వ

ఘనంగా నాగుల ఎల్లమ్మ జాతర



బోనాల ఊరేగింపుతో తరలుతున్న గ్రామస్తులు

హించారు. అమ్మవార్లకు బోనాలతో నైవేద్యం సమర్పించారు. పూజల్లో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, ఆర్టీఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, నియోజకవర్గ నాయకులు, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఫార్మాసిటీ భూ సర్వే



తాటిపర్తి సమీపంలో కొనసాగుతున్న సర్వే

యాచారం, ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి):తాటిపర్తి, నానక్‌నగర్ గ్రామాల మధ్య ఫార్మాసిటీ భూముల సర్వే పనులు జోరుగా సాగుతోంది. గురువారం నాలుగు కిలోమీటర్ల సర్వే చేశారు. రైతులకు పరిహారం చెల్లించిన భూముల స్వాధీనానికి సర్వే చేసి హద్దులు పాతుతున్నారు. గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎస్సై, కొందరు పోలీసులు పర్యటిస్తూ కమిషనరేట్ అధికారులకు సమాచారమిస్తున్నారు.

కోర్టు కేసులోని భూమి సర్వేకు యత్నం ..

మేడిపల్లిలో రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులు సర్వే నంబర్65 భూమి కోర్టు కేసులో ఉందనే విషయం తెలియక సర్వేకు పూనుకున్నారు. రైతులు ఈ విషయం చెప్పినా వారు వినలేదు. దీంతో పోలీసులు చేరుకొని రైతులను సముదాయించారు. కోర్టు వివాదముందని చెబితే సర్వే చేయం అని అధికారులు చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

నిర్మాణ రంగ కార్మికులకు బయోమెట్రిక్ విధానాన్ని రద్దుచేయాలి



మాట్లాడుతున్న కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నరసింహ

శంషాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి):భవన నిర్మాణరంగ కార్మికులకు బయోమెట్రిక్ వేలిముద్ర విధానంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ప్రతీ పనికి వేలిముద్ర మ్యాచ్‌కాక కార్మికులు లబ్ధిపొందలేకపోతున్నారని నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎం. నరసింహ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నిత్యం సిమెంట్, ఇటుక, కంకర తదితర తాపి పనులతో కార్మికుల వేలిముద్రలు గురుకుబారుతాయని, దీంతో ఆధార్ వేలిముద్రలతో సరిపోలక డినైడ్ అయి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. దీనికి బదులు కార్మికులకు ప్రత్యామ్నాయ విధానాన్ని అమలుచేయాలని కోరారు. లేబర్ అడ్డాల వద్ద సదుపాయాలు కల్పించాలన్నారు. శంషాబాద్‌లో జరిగిన సంఘం రాష్ట్ర సదస్సులో పలు తీర్మానాలను ఆమోదించామన్నారు. వలస కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ ప్రభుత్వాలు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పి.పర్వతాలు, యాదగిరి, మల్లికార్జున్, శివశంకర్, శేఖర్‌రెడ్డి, గిరి, ప్రభు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులు అమాయకులను చంపడం హేయం



సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

చేవెళ్ల, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి):కశ్మీర్‌లోని పహెల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు టూరిస్టులను చంపడం హేయమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య అన్నారు. గురువారం చేవెళ్ల పరిధి కందవాడలో పార్టీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 27మంది అమాయకులు ఉగ్రమూకల కాల్పులకు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 145కోట్ల మంది భారతీయులు తల్చుకుంటే ఉగ్రవాదులు, వారిని ఇండియాపైకి ఉసిగొల్పుతున్న పాకిస్తాన్ ఎక్కడుంటుందో ఊహించుకోవాలని హెచ్చరించారు. మోదీ పాలనలో దళిత, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణచారి, నాయకులు సత్తిరెడ్డి, మంజుల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కంకరపై నడవలేక..

ఆమనగల్లులోని ఆరోవార్డు సాయినగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. నెలక్రితం కంకర పోసి వదిలేశారు.

- ఆమనగల్లు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి)

దరఖాస్తుల గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలి

- మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు దరఖాస్తుల గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు సాంబశివరావు, బాబు మోసెస్, ఝాన్సీ రాణి, కాంతమ్మ, వినోద్, శివప్రసాద్ తదితరులతో కలిసి జిల్లాలోని అన్ని బ్యాంకర్ కంట్రోలర్లతో సమావేశం నిర్వహించి రాజీవ్ యువవికాసం పథకానికి వచ్చిన దరఖాస్తులు, గ్రౌండింగ్ ఎలా చేస్తున్నారనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో శారద, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఎస్ఏన్ చౌదరి, కోశాధికారి ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షుడు రాంచంద్రమూర్తి, జాయింట్ సెక్రటరీ వెంకటప్పయ్య పాల్గొన్నారు.

కమనీయం.. లక్ష్మీనారాయణస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

తలకొండపల్లి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి మండలం వెంకటాపూర్‌లో గల లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గురువారం లక్ష్మీదేవి సమేత లక్ష్మీరాయణ స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథులుగా వచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ తిరుమణి శేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ బి.అంజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో వసతులు ఏర్పాటు చేశారు. అర్చకులు యాదగిరి నర్సింహశాస్త్రి, కామేశ్వరమూర్తి కల్యాణ తంతు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ, బండ్లు తిరగడం కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, అధికారులు రమేశ్, గట్ల కేశవరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, కాసు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, విజయ్‌కుమార్‌రెడ్డి, అంజనేయులు గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, నిరంజన్, మల్లేశ్, కృష్ణయ్య, శంకరయ్య, చంద్రయ్యగౌడ్, బాలస్వామి, అంజయ్య, అజీం, ఆరిఫ్, యాదగిరి, రాఘవేందర్, లక్ష్మీనర్సింహారెడ్డి, ముజ్బుర్ రహెమాన్, పవన్, కిరణ్, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.



ర్యాంకర్ ఇంద్రార్చితకు స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే శంకర్

యుపీఎస్సీ ర్యాంకర్‌కు అభినందనల వెల్లువ

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): యుపీఎస్సీలో ర్యాంక్ సాధించిన ఇంద్రార్చితను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే యాదయ్య సన్మానించి, అభినందించారు. షాద్‌నగర్‌లోని టీచర్స్ కాలనీలో ఉంటున్న హోటల్ వ్యాపారి రాఘవేందర్‌రావు-మమత దంపతుల కూతురు ఇంద్రార్చిత యుపీఎస్సీలో 739వ ర్యాంక్‌ను సాధించింది. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య వేర్వేరుగా రాఘవేందర్ రావు ఇంటికి వెళ్లి ఇంద్రార్చితకు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతోద్యోగం పొందేలా, షాద్‌నగర్‌కు గుర్తింపు తెచ్చేలా ఇంద్రార్చితను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. ఇదే పట్టుదలతో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇంద్రార్చితను అభినందించిన వారిలో వ్యాపారవేత్త గోపాల్‌గుప్తా, ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు బస్వం, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకులు నరేందర్, లక్ష్మీనారాయణ, మురళీధర్‌రెడ్డి, నర్సింహ, యుగంధర్, కిషోర్, శేఖర్, జర్నలిస్టులు ఉన్నారు.

రోడ్డు కల్వర్టుల పూడ్చివేత



మట్టితో పూడ్చివేసిన కల్వర్టు

కేశంపేట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఇటీవల వేసిన డబుల్ రోడ్డు దెబ్బతినకుండా, వర్షపు నీరు వెళ్లేలా కల్వర్టులు నిర్మించారు. కొందరు కల్వర్టును మూసివేశారు. ఇలా అయితే వర్షాలు కురిస్తే నీరు పోక రోడ్డు దెబ్బతింటుందని గ్రామస్తులు అంటున్నారు. సంగెం-వేముల్‌నర్వ డబుల్ రోడ్డులో అవసరం ఉన్నచోట కల్వర్టులు నిర్మించారు. అయితే సంగెం సమీపంలో కొందరు పొలం వద్ద కల్వర్టు మునిగిపోయేలా మట్టిపోశారు. అధికారులు రోడ్డు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కల్వర్టును పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రగతికి గ్రామాలే పట్టుకొమ్మలు

కేశంపేట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): దేశ ప్రగతికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు బాగుండాలని జరుగాలని ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి అన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామసభలు నిర్వహించారు. కొనాయపల్లి, సుందరాపురం, కేశంపేట, కాకునూర్ ఎంపీడీవో పాల్గొన్నారు. నీటిని వృథా చేయొద్దని, ఓపెన్ నాళాలకు మూతలు బిగించేలా చూడాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీవో కిష్టయ్య, ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన



ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

వికారాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ వికారాబాద్ కోర్టు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించి ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. మూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతికి మౌనం పాటించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూలి బస్వరాజ్ మాట్లాడుతూ.. పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఉగ్రదాడి కారకులను వదిలిపెట్టొద్దని, కఠిన చర్యలు తీసుకోవాలంటూ కేంద్రానికి రాసిన లేఖను ఆర్డీవోకు అందజేశారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఎస్.శుభప్రద్‌పటేల్, బార్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శంకరయ్య, కోశాధికారి మోహన్, లైబ్రేరియన్ సాయికుమార్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పెద్దేముల్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు పథకాలు ప్రవేశపెట్టారని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దేముల్‌లో మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాయిదాలు సక్రమంగా చెల్లించి మరింత ఎక్కువ రుణం పొందాలని సూచించారు. అనంతరం మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా యాలటి పావని, కార్యదర్శి తలారి స్వరూప, కోశాధికారిగా మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్‌ప్రసాద్, డీపీఎం వీరయ్య, ఏపీఎం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రగతి నివేదిక ప్రవేశపెడుతున్న అధికారులు

మారిన స్టూడెంట్ డ్రెస్ డిజైన్

తాండూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల డ్రెస్‌లో మార్పులు చేశారు. 6, 7 తరగతుల బాలబాలికలకు ఫుల్ ప్యాంట్‌ను కుట్టిస్తున్నారు. ఒక జతకు సరిపడా క్లాత్‌ను సరఫరా చేయాలని టీజీఎస్‌కోకు సూచించారు. యూనిఫాం కుట్టేందుకు వస్త్రాన్ని ప్రభుత్వం పట్టణాల్లో మెప్మాకు, మండలాల్లో సెర్ప్‌కు సరఫరా చేశారు. ఆర్పీల ఆధ్వర్యంలో కొలతలను ప్రారంభించారు. తాండూరులో టీఎంసీ రాజేంద్రప్రసాద్ డ్రెస్ మెటీరియల్‌ను అందజేశారు.



కొత్త డిజైన్‌లో విద్యార్థుల యూనిఫాం

ఆన్‌లైన్ ఆటలొద్దు!

- వీడియో గేమ్స్, మొబైల్ చాటింగ్‌లతో నష్టాలే!
- సెలవులను సద్వినియోగం చేసుకోవాలి
- ఒత్తిడి లేని ఆటలాడాలి.. కళల్లో నైపుణ్యం పెంచుకోవాలి
- పెద్దల పర్యవేక్షణతో ఉత్తమ ఫలితాలు



పరిగిలోని ఓ నెట్‌క్యాఫ్‌లో వీడియోగేమ్ ఆడుతున్న పిల్లలు

పరిగి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): బడి పిల్లలకు వేసవి సెలవులొచ్చాయ్! ఇక వారు పుస్తకాలు పక్కనబెట్టి ఆటల్లో మునిగి తేలుతారు. ఇప్పటిదాకా స్కూలుకు వెళ్లిన వారు సెలవుల్లో నచ్చిన ఆటలు ఆడుకుంటారని వదిలేస్తే పొరపాటే. ఎందుకంటే ఈ చిన్నజాగ్రత్తలే వారి జీవితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అదెలాగో చూద్దాం. ఎనిమిదేళ్ల వయసు నుంచి 16ఏళ్ల వయసు పిల్లల్లో మొబైల్ చాటింగ్, ఫేస్బుక్, ఇన్‌స్టా, కంప్యూటర్ గేమ్స్‌పై ఆసక్తి చూపుతున్నారు. ప్రతింట్లో స్మార్ట్ ఫోన్లు, మొబైల్ నెట్ ఉండడంతో చాలా మంది పిల్లలు నెట్‌గేమ్స్‌కు అలవాటుపడ్డారు. ఆడపిల్లలతో పోలిస్తే మగ పిల్లలు మరింత ఎక్కువగా వీడియో గేమ్స్ ఆడుతున్నారు. నీడపట్టున ఏదో ఆడుకుంటున్నారులే తలిదండ్రులు సైతం వదిలేస్తున్నారు. కానీ ఇది సరికాదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. పిల్లలు ఆడే వేగవంతమైన వీడియో గేమ్స్ వారి మానసిక, శారీరక స్థితిపై దుష్ప్రభావం చూపుతాయని హెచ్చరిస్తున్నారు.

డిజిటల్ గేమ్స్‌తో అనర్థాలే...

బైక్‌పై మీద ఓ వ్యక్తి వెళ్తుండగా.. అతడిని నలుగురు ఓవర్‌టేక్ చేస్తారు. మరో హీరో వారందరిక కంటే ముందు వెళ్లి ఫైటింగ్‌కి రమ్మనడంతో కొట్లాట మొదలవుతుంది. యానిమేషన్ వీడియోలో కొట్లాడే వారి సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. రక్త ధారాగా కారుతుంది. ఈ గేమ్ హింసాత్మకంగా ఉంటుంది. ఇది చూసి పిల్లలు ఆనందిస్తారు. అలాగే రైఫిల్స్, పిస్తోళ్లు, గన్స్‌తో కాల్చుకోవడం వంటి గేమ్‌లను కూడా ఆసక్తిగా చూస్తారు. డిజిటల్ యానిమేషన్ గేమ్సే అయినా ఇలాంటి హింసాత్మక వీడియోలు పిల్లల్లో యాక్షన్, హింసాత్మక ప్రవృత్తిని ప్రోత్సహిస్తాయని, జీవితంలో తామూ అలాగే చేయాలని అనుకుంటారని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది పిల్లల జీవితానికి చెడును చేస్తుంది. ఇవే కాదు భారీ లారీలు, కార్లు, మోటారు సైకిల్స్ వగైరా ఆటల్లోనూ ఒకదానికొకటి ఢీకొనడం, ఓవర్‌టేక్ చేయడం, మితిమీరిన వేగంతో నడపడం వంటివుంటాయి. వాటిల్లో గెలవాలనే టెన్షన్ పిల్లల్లో ఉంటుంది. తరచూ ఇలాంటి మొబైల్ ఆటలతో చిన్నారుల మానసిక స్థితి సహజత్వాన్ని కోల్పోతుంది. చికాకు పెరుగుతుంది. ప్రతిదానికీ కోపం తెచ్చుకుంటారు. ఇతరాంశాలపై ఆసక్తి తగ్గుతుంది. శారీరక శ్రమ చేయలేరు. ఒకేచోట కూర్చుండడంతో ఊబకాయం వస్తుంది. గేమ్స్ ఆడుతూ చిరుతిండ్లు తింటే తిండిపోతులవుతారు. దృష్టి లోపాలూ తప్పవు. చిన్న వయసులోనే బీపీ, షుగర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక రుగ్మతలు వస్తాయి. తల్లిదండ్రులు, వేరెవరైనా చెప్పిన మాటలను పట్టించుకోరు. నిజ జీవిత విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. యానిమేషన్లు, కామిక్స్, కార్టూన్లు వారిని ప్రభావితం చేస్తాయి. భయం గొలిపే దయ్యాల కథలు, గ్రాఫిక్స్ వంటి వాటిని చూసి పిల్లలు రాత్రుల్లు భయపడతారు కూడా. ఇలాంటివి చూడకుండా తల్లిదండ్రులే జాగ్రత్తలు తీసుకోవాలి. ఫోన్లు, కంప్యూటర్ గేమ్స్ ఆడేకంటే కంటే శారీరక ఆటలకు పిల్లలను ప్రోత్సహించాలి.

ఒత్తిడి లేకుండా గడపాలి



వేసవి సెలవుల్లో ఇంగ్లిష్, హిందీ, ఇతర ఇండియన్ భాషలు నేర్చుకునే పుస్తకాలు, మంచి కామిక్స్ చదవాలి. స్ఫూర్తివంతుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలి. ఇలాంటివి గూగుల్/యూట్యూబ్‌లోనూ దొరుకుతాయి. చెస్, క్యారమ్ ఆటలను ఆడించాలి. సాయంత్రం వేల క్రికెట్, టెన్నిస్, స్విమ్మింగ్ వంటి ఔట్‌డోర్ గేమ్స్‌ను ఆడించొచ్చు. వీలుంటే కంప్యూటర్ పరిజ్ఞాన సముపార్జనకు రోజూ గంట, రెండు గంటల కోర్సుకు పంపితే భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటుంది. సంగీతం, నృత్యం, పెయింటింగ్ వంటి కళలను నేర్పిస్తే సృజనాత్మకత పెరుగుతుంది. సెలవుల్లో టెన్షన్ లేని, ఒత్తిడి లేని వ్యాపకాలకు పిల్లలను ప్రోత్సహించాలి.

- డాక్టర్ ప్రవీణ్‌కుమార్, పరిగి

ఉపయోగాలూ ఉన్నాయి



సాంకేతిక పరికరాలు, టెక్నిక్స్‌తో లాభాలూ ఉన్నాయి. గ్యాడ్జెట్స్ వాడకంతో టెక్నాలజీ వినియోగంపై నాలెడ్జ్ పెరుగుతుంది. వీడియో గేమ్స్‌తో పిల్లల్లో కొంత సృజనాత్మకత, ఆలోచనా విధానం అలవడుతుంది. రోజూ గంట కంటే ఎక్కువసేపు వీడియోగేమ్స్ ఆడొద్దు. ప్రమాదకర గేమ్స్ జోలికి వెళ్లొద్దు. ఆలోచనా విధానాన్ని, స్మార్ట్‌నెస్‌ను పెంచే గేమ్సే ఎంపిక చేసుకోవాలి. అలాంటి వాటితో పిల్లల్లో సమస్యలను ఎదుర్కొనే స్థాయిలు మెరుగవుతాయి.

- ఆంజనేయులు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, పరిగి



నటుడు సునీల్‌తో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

కందుకూరులో సినీ నటుడు సునీల్ సందడి

కందుకూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయానికి గురువారం ఉదయం సినీనటుడు సునీల్ వచ్చారు. ఆయన రాకను గమనించిన స్థానికులు, రెవెన్యూ సిబ్బంది ఆయనతో ఫొటో దిగేందుకు పోటీపడ్డారు. రాచులూరులో సునీల్ రెండెకరాల భూమి కొన్నాడు. భూమి రిజిస్ట్రేషన్‌కు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న భూముల ధరలతో పారిశ్రామికవేత్తలు, సినీ నటులు, దర్శకులు భూములను కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు.

విద్యుదుత్పత్తి ప్లాంట్‌ను మూసివేయాలి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): నగరంలోని జవహర్‌నగర్ డంప్ యార్డులో వ్యర్థాలతో విద్యుదుత్పత్తి ప్లాంట్‌తో పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఉన్న దృష్ట్యా ప్లాంట్‌ను మూసివేయాలని పలు సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం డంప్ యార్డు వ్యతిరేక జేఏసీ, నవోదయ వెల్ఫేర్ సొసైటీ, సీఎస్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థలు ప్రకటన విడుదల చేశాయి. యార్డు చుట్టూ పరిసరాలను తాము పరిశీలించామని, విద్యుత్ ప్లాంట్‌తో అక్కడ నెమ్మదిగా ప్రజారోగ్య విపత్తు, పర్యావరణ సంక్షోభం తలెత్తుతున్నాయని తెలిపారు. స్థానికులు భౌతిక, పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటున్నారని, కలుషిత గాలి, బూడిద కప్పిన ఇళ్లు, కలుషిత భూగర్భ జలాలు, దుర్వాసనతో అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యుదుత్పత్తి ప్లాంట్ హరిత పరిష్కారమని చెబు

వైద్య వృత్తి పవిత్రమైంది



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, విప్ మహేందర్‌రెడ్డి, ముఖ్య అతిథులు

చేవెళ్ల, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సమాజంలో వైద్యవృత్తికి ఎంతో గౌరవం ఉందని, వైద్యులు దైవంతో సమానమని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్(2019)బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను చేవెళ్ల పరిధిలో గల ఓ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. స్పీకర్, చీఫ్ విప్, శాంతా బయోటెక్ ఫార్మా అధిపతి పద్మభూషణ్ అవార్డీ డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, కళాశాల గ్రూప్ వైస్‌చైర్మన్ వరదారెడ్డి పాల్గొని ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న 132 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లును ప్రదానం చేశారు.ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో వైద్య రంగంలో అపార అవకాశాలున్నాయన్నారు. గతంలో పెద్ద జబ్బుల చికిత్స కోసం అమెరికా వెళ్లేవారని, ప్రస్తుతం మన దేశంలోనే అధునాతన వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. హైదరాబాద్‌లో వరల్డ్ క్లాస్ ఆస్పత్రులు ఉన్నాయన్నారు. విదేశాల నుంచి సైతం ఎంతో మంది చికిత్స కోసం మన దేశానికి, ముఖ్యంగా హైదరాబాద్‌కు వస్తున్నారని చెప్పారు. వైద్యవృత్తిలో ప్రధానంగా సేవాగుణం, ఓపిక ఉండాలన్నారు. పేదలకు ఉచిత వైద్యసేవలందించేందుకు కృషిచేయాలన్నారు. వైద్య రంగంలో వస్తున్న పోటీని తట్టుకునేందుకు యువ వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి వైద్యరంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారని, రాష్ట్రంలో కొత్తగా 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 4,090కి చేరిందన్నారు. ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ వైద్యులు గ్రామీణులకు సేవా భావంతో వైద్యం చేయాలని సూచించారు. తమ కళాశాల మొదటి బ్యాచ్‌లో 132మంది విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేశారని చెప్పారు. ఈ మెడికల్ కాలేజీని యూనివర్సీటీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. శాంతా బయోటెక్ వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ... వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు మంచి మనస్సుతో వైద్యం చేయాలని సూచించారు. వైద్యులు వృత్తిధర్మాన్ని పాటిస్తూ పేదలకు వైద్యోనారాయణ అనేలా సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జోయ రాణి, డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నేత బిచ్చిరెడ్డి

అధికార పార్టీలో ఆధిపత్య పోరు!

- విభేదాలు, బెదిరింపులతో పురుగులమందు తాగి నాయకుడి ఆత్మహత్యాయత్నం
- మెరుగైన చికిత్స కోసం వికారాబాద్‌కు తరలింపు

బషీరాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): బషీరాబాద్ మండలం మైల్వార్ కాంగ్రెస్ పార్టీలో అధిపత్య పోరు ముదిరింది. కొందరు నాయకుల బెదిరింపుతో మనస్థాపనికి గురైన ఓ నాయకుడు గురువారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన పూర్తయిన గంట వ్యవధిలోనే ఈ ఘటన చోటు చేసుకోవడం కలకలం రేపింది. ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే.. మైల్వార్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సోంపల్లి బిచ్చిరెడ్డి గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటున్నాడు. అయితే పార్టీలో చేరిన కొందరు తనపై లేనిపోనివి ఎమ్మెల్యేకు చెబుతూ తనస్థాయిని దిగదార్చుతున్నారని మథనపడుతున్నాడని కుటుంబీకులు చెప్పారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే గ్రామంలో పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకొచ్చారు. ఎమ్మెల్యే సమక్షంలో బిచ్చిరెడ్డి సభలో మట్లాడుతుండగా కొందరు సమస్యలపై ఏకరువు పెట్టారు. దీంతో ఓ నాయకుడు బిచ్చిరెడ్డి నుంచి మైక్ లాక్కొని మాట్లాడారు. దీంతో బిచ్చిరెడ్డి మౌనంగా కూర్చున్నారు. ఎమ్మెల్యే మట్లాడి వెళ్తుండగా స్థానికులు కాన్వాయ్‌ను అడ్డుకుని సమస్యలపై నిలదీశారు. 'ఇదంతా బిచ్చిరెడ్డి అసమర్థత వల్లే..' అని కొందరు ఎమ్మెల్యేతో చెప్పారని మనస్తాపం చెందాడు. దీంతో బిచ్చిరెడ్డి ఇంటికొచ్చి సూసైడ్ నోట్‌రాసి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వికారాబాద్‌కు తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న ఎస్ఐ శంకర్ ఆస్పత్రికి చేరుకుని విచారణ జరిపారు. ఆసుపత్రిలో బిచ్చిరెడ్డిని ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డి, వైస్‌చైర్మన్ చందర్, గ్రామస్తులు పరామర్శించారు.

బిచ్చిరెడ్డి సూసైడ్ నోట్‌లో ఏం రాశారంటే...

"గ్రామంలో కాంగ్రెస్‌కు ఏ ఒక్క నాయకుడు లేనప్పుడూ పార్టీ కోసం పనిచేశాను. ఎమ్మెల్యేను గెలిపించుకున్నాం. ఎమ్మెల్యే కోసం గ్రామంలో వీధి దీపాలు, బోర్లు, సీసీ రోడ్లు వంటి పనులు చేయించాను. పంచాయతీ పనలు బిల్లులు కూడా రావాలి. పార్టీకి పని చేయని కొందరు ఇప్పుడూ ఎమ్మెల్యే దగ్గర చేరి నాపై లేనిపోని మాటలు చెబుతున్నారు. తరుచూ బెదిరిస్తూ నా ఎదుగుదలను అడ్డుకుంటున్నారు. దీనికి కారణం అజయ్‌ప్రసాద్, సంగిశెట్టి సతీష్, సూరెపల్లి రాజు, గుండెపల్లి బుగ్గప్ప." అంటూ సుసైడ్ నోట్‌లో పేర్కొన్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యే

పురుగుల మందు తాగిన బిచ్చిరెడ్డిని వికారాబాద్ మిషన్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించారు. గ్రామ రాజకీయాలతోనే తమ తండ్రికి ఈ దుస్థితి వచ్చిందని బిచ్చిరెడ్డి కూతుళ్లు ఎమ్మెల్యేతో ఆవేదనవ్యక్తం చేశారని తెలిసింది.

భూదాన్ భూముల అక్రమాలపై దర్యాప్తు చేయడానికి సిద్ధమా.. కాదా?

- వైఖరి తెలపాలని సీబీఐకి హై కోర్టు నోటీసులు
- నాగారంలో 26 ఎకరాల ప్రభుత్వ భూమిపై స్టే

హైదరాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): భూదాన్ భూముల అక్రమాలపై దర్యాప్తు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? లేదా?.. వైఖరి తెలియజేయాలని సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో 180, 182 తదితర సర్వే నెంబర్లలోని 26 ఎకరాల ప్రభుత్వ భూదాన్ భూముల విషయంలో అన్ని రకాల లావాదేవీలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఏపీ, తెలంగాణకు చెందిన కొందరు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి, ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో కుమ్మక్కై సదరు భూములను అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ మహేశ్వరం మండలం అమీర్‌పేట్‌కు చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది వాదిస్తూ.. పిటిషనర్ తల్లి సదరు భూమిలో ఐదు దశాబ్దాలుగా వ్యవసాయం చేస్తున్నారని, సర్వే నెంబర్ 180లో వారి యాజమాన్యంలో ఉన్న భూమిని కుట్రపూరితంగా సర్వే నెంబర్ 194లో చూపించారని తెలిపారు. ఈ భూమి భూదాన్ భూమి అని చెప్పి 22-ఏ నిషేధిత జాబితాలో పెట్టినప్పటికీ సర్వే నెంబర్లు మార్చి అక్రమంగా ప్రైవేటు వ్యక్తుల పేర్లపైకి బదలాయించుకున్నారని పేర్కొన్నారు. అవినీతి అధికారులు, హై ప్రొఫైల్ వ్యక్తులు కుమ్మక్కై పలుమార్లు విక్రయ లావాదేవీలు జరిపారని ఆరోపించారు. ఈ అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదని, ధరణి పోర్టల్‌ను దుర్వినియోగం చేస్తూ సాదాబైనామాలను క్రమబద్ధీకరించే 13-బీ సర్టిఫికెట్లు సైతం జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసినందుకు పిటిషనర్‌ను వేధించడమే కాకుండా రూ.కోటి పరువు నష్టం దావా వేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై సీబీఐ, ఈడీ విచారణకు ఆదేశించాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం.. పేద ప్రజలు సాగు చేసుకుని జీవనం సాగిస్తారనే మంచి ఉద్దేశంతో దానం చేసిన భూములను సమాజంలో పలుకుబడి కలిగిన పెద్ద వ్యక్తులు తన్నుకుపోతున్నారని వ్యాఖ్యానించింది. ప్రతివాదులుగా రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ సహా 26 మంది ప్రభుత్వ అధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది.

అంగన్‌వాడీల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

కులకచర్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా దిశ కమిటీ అడ్వయిజరీ మెంబర్ జానకిరామ్ చౌహన్ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆయనతో పాటు బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్యరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేశం, సీనియర్ నాయకులు చంద్రలింగం సందర్శించారు. కేంద్రంలోని రికార్డులు, అందిస్తున్న భోజనం, కోడిగుడ్లను పరిశీలించారు.

'ఉపాధిహామీ'ని పకడ్బందీగా అమలు చేయాలి

దోమ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు హెచ్.సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి పి.రఘురాం డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం దోమ మండలంలోని తిమ్మయిపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.


కొడంగల్: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు


బొంరాస్‌పేట్: నిరసన తెలుపుతున్న యువకులు


ఘట్‌కేసర్: ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

ఉగ్రదాడి అమానుషం


ధారూరు: ధారూరులో కొవ్వొత్తులతో నిరసన


కొడంగల్ రూరల్: ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మౌనం పాటిస్తున్న న్యాయవాదులు

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనను నిరసిస్తూ కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల్లో గురువారం ర్యాలీ నిర్వహించారు. కొడంగల్‌లో మక్కామస్జీద్ నుంచి ముస్లిం మైనారిటీ సోదరులు అంబేడ్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బొంరాస్‌పేట్‌లో యువకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉగ్రదాడి బాధాకరమని మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ధారూరులో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. కొడంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బాధిత కుటుంబాలకు మద్దతుగా జాతీయ ఐక్యత పట్ల అంకితభావం చూపిస్తూ విధులను బహిష్కరించినట్లు తెలిపారు. ఘట్‌కేసర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఎం నాయకులు చింతల యాదయ్య, సబిత ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఏప్రిల్ 24

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు


దిర్సంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం విక్రయాల్లో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దిర్సంపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 122 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

కులకచర్ల: రైతులు వరి ధాన్యం మద్దతు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. అంతారం, పుట్టపహాడ్ గ్రామాల్లో గురువారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, సొసైటీ సీఈవో బక్కారెడ్డి, రాజశేఖర్‌గౌడ్, భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

దుద్యాల: రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్ అన్నారు. దుద్యాల మండలంలోని గౌరారంలో గురువారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

బొంరాస్‌పేట్: రైతులు ప్రభుత్వ మద్దతు ధర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చౌదర్‌పల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి


బొంరాస్‌పేట్: చెక్కులు అందజేస్తున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్/దుద్యాల/కొడంగల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడపడుచుల పెళ్లిలకు ప్రభుత్వం అండగా ఉంటూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు గురువారం అధికారులతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. 71 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. అదేవిధంగా దుద్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మందికి కల్యాణలక్ష్మి, ఇద్దరికి చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్ తదితరులతో కలిసి 24 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వనాలతో ఆహ్లాదం

ప్రకృతి వనాలు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. పట్టణంలోని లాహోటీ కాలనీలో ప్రకృతి వనం ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. కాలనీలో దాదాపు మూడెకరాల విస్తీర్ణంలో ప్రకృతి వనంలో వాకింగ్ ట్రాక్, ఆటస్థలాలు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలో 1,107 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో మూడేళ్ల నుంచి ఆరేళ్ల వరకు 20 వేల మంది చిన్నారులు నమోదయ్యారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించినా ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదనేది తెలిసిందే. జిల్లాకు 30 ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని విద్యా శాఖ ఉన్నతాధికారులు యోచిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో కనీసం 30 మంది చిన్నారులకు ప్రైవేశాలు కల్పించాలని భావిస్తున్నారు. జిల్లా విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు ఏయే ప్రాథమిక పాఠశాలలు అనుకూలంగా ఉన్నాయనేది గుర్తించి విద్యా శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నారు. కొత్తగా ప్రారంభించే ప్రీ ప్రైమరీ తరగతుల్లో చేరే చిన్నారులను ఆకట్టుకునే పుస్తకాలతో పాటు బొమ్మలు, టై, బూట్లు, ఇతర కిట్లను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

బడులను బలోపేతం చేసేందుకే..

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటేటా తగ్గిపోవడానికి ఇంగ్లిష్ మీడియంలో విద్యా బోధన లేకపోవడమేనని తెలుస్తోంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం తరగతులు ప్రారంభించినప్పుడు ప్రీ ప్రైమరీ తరగతులను కూడా ప్రారంభించారు. ఆ సమయంలో ప్రవేశాలు కొంత పెరిగినా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పంపిణీలో సమస్యలు ఉత్పన్నం కావడంతో ఆ తరగతులు కొనసాగలేదు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచే ప్రవేశాలను కల్పిస్తున్నారు. అదే ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ నుంచే ప్రవేశాలు కల్పిస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటేటా తగ్గుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తే ప్రైవేట్‌కు దీటుగా బలోపేతమవుతాయనే అభిప్రాయం విద్యా కమిషన్ వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది.

రైతులకు చుట్టంలా 'భూ భారతి'

(5వ పేజీ తరువాయి)

పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, ఏఈవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో సమస్యల పరిష్కారం

బషీరాబాద్: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. బషీరాబాద్‌లోని రైతు వేదికలో కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి చట్టంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతిపై అవగాహన కల్పించారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్ అధ్యక్షతన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అలాగే మండలంలోని మైల్వార్, కాశీంపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వైస్ చైర్మన్లు అజయ్‌ప్రసాద్, చందర్‌నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కలాల్ నర్సింహులుగౌడ్, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు శాంతి, మాజీ వైస్ ఎంపీపీ ఖాలేద్ పాల్గొన్నారు.

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

యాలాల: భూభారతి చట్టంతో ఎక్కడి భూ సమస్యలు అక్కడే పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. యాలాల మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, తహసీల్దార్ అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులు రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో పుష్పలీల, ఏవో శ్వేత తదితరులు పాల్గొన్నారు.

'అగ్నిపథ్'కు యువకుడి ఎంపిక


చక్రవర్తిని అభినందిస్తున్న పంచాయతీ కార్యదర్శి

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెట్లకుంట గ్రామానికి చెందిన యువకుడు పాలెపల్లి అనంతయ్య, నర్సమ్మ దంపతుల కుమారుడు పాలెపల్లి చక్రవర్తి అగ్నిపథ్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి సిద్ధు అభినందించారు. యువకుడు చక్రవర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

'గృహజ్యోతి' యూనిట్ విషయంలో మోసం

తాండూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో పేదప్రజలకు 200యూనిట్లకు అధికంగా బిల్లు వసూలు చేస్తూ గృహజ్యోతిదారులను మోసం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాస్ ఆరోపించారు. 200యూనిట్ వరకు ఉచితమని చెప్పి ప్రతీఒక్కరికి జీరో బిల్లు కొట్టకుండా ప్రతి ఇంటికి 200లకు పైగా బిల్లులు చేసి డబ్బులు కట్టాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. దీనిపై విచారణ జరపాలన్నారు. లేదంటే ఈనెల 25న (నేడు) ఉదయం 11 గంటలకు తాండూరు డివిజన్ ఏడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

అంతారంలో తోటమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



తాండూరు మండలం అంతారంలో తోట మైసమ్మ దేవాలయం పునః నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. తోట మైసమ్మ విగ్రహానికి ప్రత్యేకపూజలతోపాటు హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పుల్ల వెంకట్‌రెడ్డి, సీహెచ్ లాలప్ప, శాంతయ్య పాల్గొన్నారు. పూజారి వెంకటాచార్ శుక్రవార్ కార్యక్రమాలను నిర్వహించారు.

- తాండూరు రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి)

కలగానే 'ఇంటిగ్రేటెడ్'

(5వ పేజీ తరువాయి)

ప్రధాన రహదారులపై నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయడం సమస్యగా మారింది. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. 2002లో రైతు బజారు ఏర్పాటు కోసం అప్పటి ఎమ్మెల్యే కె.హరీశ్వర్‌రెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు. శిలాఫలకం వేసి 23 ఏళ్ల గడుస్తున్నా దానిని సైతం ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు స్లాబ్ స్థాయిలోనే నిలిచిపోవడం.. రైతు బజారు నిర్మాణం కూడా వివాదంగా మారడంతో ఏళ్లుగా ఇబ్బందులు తప్పడం లేదు. నియోజకవర్గంలోని కులకచర్ల, దోమ, బొంరాసిపేట్, పూడూర్ గ్రామాలకు చెందిన వేలాది మంది పరిగికి వస్తుంటారు. వారానికి రెండు రోజులు జరిగే సంతలో క్రయవిక్రయాలు జరుపుతారు. అక్కడ సరైన సదుపాయాలు లేకపోవడంతో రోడ్డుపైనే టెంట్లు వేసుకొని క్రయవిక్రయాలు చేస్తున్నారు. దీంతో జనాలతో రోడ్లన్నీ కిక్కిరిసి ఇబ్బందికరంగా మారుతుంది. వర్షాకాలం అయితే రెండితల అవస్థలు పడాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు.

త్వరలోనే పరిష్కారమవుతుంది



రైతు బజారు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం సమస్య త్వరలోనే పరిష్కారం కానుంది. పెండింగ్‌లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, నిలిచిపోయిన ఇంటిగ్రేటెట్ మార్కెట్ నిర్మాణాల కోసం ఎమ్మెల్యే సహకారంతో మంత్రి తుమ్మలను కలిశాం. త్వరలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. రైతులకు విశ్రాంతి భవనం, వే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తాం. అలాగే రైతు బజారు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

- పరశురాంరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్, పరిగి

మార్కెట్‌శాఖకు ఇవ్వాలని లేఖ రాశాం



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ స్థలం మార్కెట్‌శాఖదే. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మాణం కోసం రూ.3 కోట్లు మంజూరుకాగా నిధుల సమస్యతోనే పనులు నిలిచిపోయాయి. నిర్మాణ పనులను మున్సిపల్ నుంచి మార్కెట్‌శాఖకు బదలాయించాలని కలెక్టర్‌కు లేఖ రాశాం. మా పరిధిలోకి రాగానే పనులు ప్రారంభిస్తాం.

- విజయకిశోర్, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి

రైతు బజారు త్వరగా ఏర్పాటు చేయాలి



పరిగిలో రైతుబజారును త్వరగా ఏర్పాటు చేయాలి. రోడ్డుపై ఇరుకు స్థలంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మార్కెట్ శాఖ అధికారులు త్వరగా రైతు బజారు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రైతు బజారులో వ్యాపారులకు కాకుండా రైతులకు అవకాశం ఇవ్వాలి.

- టీవీ నర్సింహులు, బీజేపీ కార్యదర్శి, పరిగి

సంక్షిప్తంగా..

రామరాజు సేవలు మరువలేనివి

శామీర్‌పేట: మాజీ సర్పంచ్ బత్తుల రామరాజు యాదవ్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, మాజీ సర్పంచ్ బత్తుల కిశోర్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం శామీర్‌పేటలోని అమ్మానాన్న అనాథాశ్రమంలో పండ్లు, వంట సామగ్రిని అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

మేడ్చల్ టౌన్: ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడానికి గురువారం మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్ స్థానిక ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.

సమ్మర్ క్యాంపు ప్రారంభం

పరిగి: శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిట్టకోడూరు పాఠశాలలో సమ్మర్ స్కూల్ క్యాంపును మిట్టకోడూరు పాఠశాల హెచ్‌ఎం ఎండీ ఉస్మాన్‌అలీ గురువారం ప్రారంభించారు.

పరిగిలో సత్యసాయిబాబా వర్ధంతి

పరిగి: పరిగిలో సత్యసాయిబాబా వర్ధంతి సందర్భంగా పరిగి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీపీ అరవింద్‌రావు తెలిపారు. సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు లింగప్ప, వేణు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనలో రాజ్యాంగమే ప్రధానం

బంట్వారం: మతాలు, కులాలు ప్రాముఖ్యం కాదని, భారత రాజ్యాంగమే ప్రధానమని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బొపునారం, బస్వాపూర్ గ్రామాల్లో గురువారం భారత సంవిధాన్ అబియాన్‌లో భాగంగా ర్యాలీ నిర్వహించారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

మేడ్చల్ టౌన్: ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ఆదివారం మేడ్చల్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేకంగా బస్సు సర్వీసును నడుపుతున్నట్లు మేడ్చల్ ఆర్టీసీ డిపోమేనేజర్ సుధాకర్ తెలిపారు. వర్గల్ సరస్వతీ ఆలయం, కొమరవెల్లి మల్లన్న ఆలయం, లియాబాద్ వేంకటేశ్వర స్వామి ఆలయం, భువనగిరి స్వర్ణగిరి ఆలయాలను దర్శించుకునే వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300 చార్జి చేస్తునట్లు తెలిపారు.

మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం

కులకచర్ల: మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని గురువారం రైతు వేదికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా సాల్విడ్ గ్రామానికి చెందిన సంతోష, కార్యదర్శిగా ఇప్పయిపల్లి సుధ, కోశాధికారిగా పీరంపల్లి శ్రీలత ఎన్నికయ్యారు.

వైభవంగా బీరప్పస్వామి జాతర

మోమిన్‌పేట్: మండలంలోని టేకులపల్లిలో గురువారం శ్రీ మల్లికార్జునస్వామి శ్రీ కామరతి బీరప్పస్వామి జాతర ప్రారంభమైంది. ఈ ఉత్సవాలు ఈనెల 24 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గురువారం తెలిపింది.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

మోమిన్‌పేట్: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని టేకులపల్లి గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులను కార్యదర్శి మాధవి, కారోబార్ నర్సింములు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

మహిళా సంఘం నూతన గ్రామ కమిటీ

దుద్యాల: చెట్టుపల్లి తండా గ్రామ ఐక్య పరస్పర సహాయ సంఘాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నిర్మల, కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా హన్మిబాయి, ఉపాధ్యక్షురాలిగా మున్నిబాయి, సహాయ కార్యదర్శిగా శాంతిబాయిలతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

27న ఎంసెట్ మాక్ టెస్ట్

తాండూరు: సింధూ కళాశాల, సేవా భారతి, హిందూ ధార్మిక పరిషత్ సంయుక్తంగా తాండూరులోని సింధూ డిగ్రీ కళాశాలలో ఈనెల 27వ తేదీన ఎంసెట్ మాక్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

వికారాబాద్: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ 25 ఏళ్ల రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శుభప్రద్‌పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

కొడంగల్ రూరల్: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను గురువారం కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్‌లో నాయకులు ఆవిష్కరించారు.

విద్యార్థి తల్లిదండ్రులకు సన్మానం

పరిగి: పరిగి పట్టణానికి చెందిన బి.సాయితన్మయి ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో 994/1000 ద్వితీయ ర్యాంకు సాధించిన సందర్భంగా గురువారం ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.నాగేశ్వర్, జిల్లా ప్రధానకార్యదర్శి దేశమోని మాణిక్యంలు విద్యార్థి తల్లిదండ్రులు చంద్రయ్య, అనురాధలను సన్మానించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

బషీరాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మైల్వార్ వద్ద గురువారం రూ.55కోట్ల సీడీఎఫ్ నిధులతో చేపడుతున్న బీటీరోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మైల్వార్‌లో రూ.20లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డును ఆయన స్థానిక నాయకులు సతీష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకునే యత్నం

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే వాహనం ఎక్కి తిరుగు ప్రయాణమయ్యారు. అప్పటికే అక్కడున్న మైల్వార్ జోగి కాలనీవాసులు పలువురు ఎమ్మెల్యే కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. తమ కాలనీలో సీసీ రోడ్డు వేయడం లేదని ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న బషీరాబాద్ ఎస్ఐ పి.శంకర్ వెంటనే అప్రమత్తమై జనాన్ని ఎక్కడికక్కడ చెదరగొట్టారు. దీంతో ఎమ్మెల్యే కాన్వాయ్ ముందుకు కదిలింది.

అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తాం

యాలాల: తాండూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు చేపడతామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే యాలాల మండలంలోని జుంటుపల్లి ఆలయం కమాన్ వద్ద బండమీదిపల్లి నుంచి బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి వెళ్లే డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.55కోట్లతో ఈ డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, అక్బర్ బాబా, రాజు, అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పరిగి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జైబాపు, జైభీం, జైసంవిధాన్‌లో భాగంగా గురువారం చిగురాల్‌పల్లి, గోవిందాపూర్, లక్నాపూర్, మిట్టకోడూరు గ్రామసభలు నిర్వహించారు. అలాగే చిగురాల్‌పల్లిలో రూ.15లక్షలతో సీసీరోడ్డు, రూ.20లక్షలతో చిన్నవాగుపై బ్రిడ్జి నిర్మాణం, గోవిందాపూర్‌లో రూ.15లక్షలతో సీసీరోడ్డు, మిట్టకోడూరులో రూ.30లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, లక్నాపూర్‌లో రూ.15లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. గోవిందాపూర్, చిగురాల్‌పల్లి గ్రామాల్లో సన్నబియ్యంతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరశురాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రికవరీ

కులకచర్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండీడ్‌కు చెందిన గౌరయ్య గత జనవరి 14వ తేదీన కులకచర్ల సంతలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. అప్పట్లో బాధితుడు పోలీసు లకు ఫిర్యాదుచేశాడు. నూతన టెక్నాలజీ సాయంతో ఫోన్ ఆచూకీ గుర్తించి గురువారం బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగించినట్లు ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలి

కులకచర్ల: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం అనంతసాగర్ గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు గ్రామంలో మొత్తం 162 నూతనంగా మంజూరైనట్లు తెలిపారు.